ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన అక్రమ అరెస్టును ఖండించండి

విశాలాంధ్ర-బొబ్బిలి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అలాగే జైలు నుండి చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా బయటకు రావాలని కోరుతూ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన శుక్రవారం బొబ్బిలి నుండి సింహాచలం వరకు చేపడుతున్న పాదయాత్రను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసులు చేత టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన ను తన నివాసం రాజా ప్యాలస్‌లో పోలీసులు చేత దుర్మార్గంగా ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యలను ప్రజలు ప్రజా సంఘాలు మేధావులు ఖండించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పౌర హక్కులను హరించే విధంగా అక్రమ అరెస్టులకు పాల్పడిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా తమ నాయకుడిని ఆరోగ్యంగా ఉండాలని కేసులో బెయిల్ రావాలని మొక్కు తీర్చుకోవడానికి బయలుదేరుతున్న సమయంలో పోలీసులు బొబ్బిలి కోటలోకి ప్రవేశించి కార్యకర్తలను నాయనని అరెస్టు చేయడం చూస్తే ఈ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు. తప్పుడు కేసులు పెట్టిన మాత్రాన ప్రజా ఉద్యమాలు ఆగిపోవని ఆ విషయాన్ని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం, పోలీసులు తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శ. మునకాల శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. పట్టణ సిపిఐ నాయకులు కృష్ణ పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబి నాయన అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలో దక్షిణదేవుడి తూర్పుదేవుడి తాండ్రపాపారాయ జంక్షన్, కృష్ణ టాకీస్ శ్వేత చలపతి జంక్షన్ తదితర ప్రాంతాల్లో షాపులను మూసివేసి బేబీ నాయన కు సంఘీభావం తెలిపారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబి నాయన అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పండి - టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబి నాయన రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పైన అక్రమ కేసులు అక్రమ అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ప్రభుత్వ దుర్మార్గ చర్యలను ప్రతి ఒక్కరు ముక్తకంఠంగా ఖండించాలని , దేవుడికి మొక్కు తీర్చుకునే అవకాశం కూడా ఇవ్వకుండా దుర్మార్గంగా పోలీసులు చేత అక్రమ అరెస్టులకు పాల్పడి ఎక్కడికి తరలిస్తుంద్రు చెప్పకుండా పోలీసు వాహనాల్లో తీసుకెళ్లడం దుర్మార్గం అన్నారు.

వైకాపా నేతలకు రిటర్న్ గిఫ్ట్ తప్పక ఇస్తాం..

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వైకాపా నేతలకు రిటర్న్ గిఫ్ట్ తప్పక ఇస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ అన్నారు. ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద 10వ రోజు రిలే నిరాహారదీక్షలో టీడీపీ, జనసేన నాయకులు శుక్రవారం కూర్చున్నారు. వారిని ఉద్దేశించి క్రిష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా.. నిర్దోషిగా కేసులు నుండి బయటపడతారు. జగన్‌రెడ్డి క్రూర మనస్తత్వం ఉన్నవారు కాబట్టే ప్రజల మనిషి చంద్రబాబుని అక్రమంగా జైలులో నిర్బంధించారన్నారు. చంద్రబాబుపై కుట్రలు ఆపకపోతే వైకాపా ప్రభుత్వంపై ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందన్నారు. చంద్రబాబు నిజాయితీని ఎవరూ ప్రశ్నించలేరని, కోర్టు కేసులు నుండి కడిగిన ముత్యంలా నిర్దోషిగా బయటపడతారని వెల్లడించారు. 2024లో అధికారంలోకి వచ్చేది తెదేపా ప్రభుత్వమేనని, అరాచక వైకాపా నేతలకు తప్పకుండా రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం తన ఆహ్వానం మేరకు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న టీడీపీ నేతలు, జనసేన యువతకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ రిలే నిరాహారదీక్షలో లగుడు రవి కుమార్ (జామి టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు), గొరపల్లి రాము (కొత్తవలస టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు), రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), గుమ్మడి భారతి (శృంగవరపుకోట నియోజకవర్గం మహిళా అధక్షరాలు), జుత్తాడ రామసత్యం (మండల పార్టీ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), ముక్క రామకృష్ణ (వేపాడ మండలం తెలుగు యువత అధ్యక్షులు), రాయవరపు శంకర్ (జామి మండలం తెలుగు యువత అధ్యక్షులు), కిలపర్తి హరి (ఐటీడీపీ అధ్యక్షులు-శృంగవరపుకోట మండలం), సేనాపతి గణేష్ (ఐటీడీపీ అధ్యక్షులు-వేపాడ మండలం), గొంప గణేష్ (శృంగవరపుకోట మండల యువత కార్యదర్శి), గొంప నాయుడు (నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి), శిమ్మ శ్రీను, ఇమంది సతీష్ (యూనిట్ ఇంచార్జి కొత్తవలస మండలం), పొలమరశెట్టి ప్రకాష్, గొరపల్లి ఈశ్వరరావు, జనసేన నాయకులు వబ్బిన సత్తిబాబు, వుబ్బిన సన్యాసినాయుడు, షేక్ ఫెరోజ్, సుంకర అప్పారావు, రామకోటి, వర్మ రాజు, రవి గొరపల్లి, పల్లి ధనుంజయ, ఐదు మండలాల తెలుగుదేశం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డా. కెఏ నాయుడు ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కే ఏ నాయుడు ను శనివారం గజపతినగరం ఎస్సై సిహెచ్ గంగరాజు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్ కి తరలించారు బొబ్బిలి నుండి సింహాచలం కు బేబీనాయన ఆధ్వర్యంలో ఉన్న పాదయాత్ర నేపథ్యంలో డా. నాయుడును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నెల్లిమర్ల తహాశీల్దార్ గా ధర్మరాజు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల తహాశీల్దార్‌గా డి ధర్మరాజు గురు వారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహాశీల్దార్‌గా పనిచేసిన రమణ రాజు రెండు నెలలు కిందట స్వచ్ఛంద పదవీవిరమణ చేయడంతో డిప్యూటీ తహాశీల్దార్ శైలజ తహాశీల్దార్ గా వ్యవహరించారు. గాజువాక మండల ఎలక్షన్ డిటిగా పనిచేసిన పదోన్నతిపై నెల్లిమర్ల తహాశీల్దార్ గా వచ్చారు.

గొయ్యిలు తవ్వారు... పైపులు మరిచారు

నత్త నడకన ఇంటింటి కొళాయి పనులు

కొన్నిచోట్ల పైపులు వేశారు -గోతులు మాత్రం పూడ్చరు

ఇలా అయితే తాగు నీరు అందేదెపుడు?

ఆక్షేపిస్తున్న వేపాడ గ్రామస్తులు

విశాలాంధ్ర-వేపాడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి కొళాయిల ఏర్పాటులో జరుగుతున్న నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. ముఖ్యంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మరీ వర్ణనాతీతంగా మారింది. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారుల అలసత్వమో, పాలకుల చేతగాని తనమో తెలీదు గాని సకాలంలో పనులు సక్రమంగా ప్రజలు అవస్థలు పడుతున్న మాట వాస్తవం.మండల కేంద్రం వేపాడలో ఇంటింటి కొళాయిల ఏర్పాటుకు పేజ్ -1లో 23లక్షల 50వేల నిధులు మంజూరు కాగా టెండర్ పూర్తి చేసి ఇటీవల పనులు ప్రారంభించారు. అలాగే ఫేజ్ -2లో రూ 58లక్షల 30వేలు మంజూరు కాగా ఇంకా టెండర్ ప్రక్రియ పూర్తి కావలసి ఉంది. అయితే పేజ్ -1కు సంబంధించి ఆ మధ్యకాలంలో సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించగా రెడ్డివారి వీధిలో పైపుల ఏర్పాటుకు గోతులు తీసి పైపులు వేయకుండా తాత్సారం చేస్తున్నారు. అలాగే యాత వీధిలో గోతులు తవ్వి పైపులు వేసినప్పటికి గోతులు మాత్రం పూడ్చకుండా విడిచిపెట్టారు. దాంతో ఆయా వీదుల్లో ప్రజలు ఎటు వెళ్లాలన్నా రావాలన్నా గోతులు దాటి వెళ్లేందుకు నిత్యం నరకం చూడాల్సి వస్తోంది. అధికారులు పట్టించుకోరు కాంట్రాక్టర్ కనిపించరు అంటూ అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా త్వరితగతిన ఇంటింటి కొళాయిల పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గోతిలో పడ్డ వాహనదారునికి గాయాలు

విశాలాంధ్ర-జామి : మండలంలోని జేడీ వలస గ్రామంలో సచివాలయం భవనం ఎదురుగా వాటర్ వర్క్స నిమిత్తం తీసిన గోతిలో ఓ వాహనదారుడు తన వాహనంతో పాటు పడిపోయిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో వాహనదారుడు పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న కృష్ణకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గమనించి వాహనంతో పాటు ఆయనను గోతి నుంచి బయటకు తీశారు. గ్రామంలో తాగునీటి పనుల నిమిత్తం రెండు వారాల క్రితం ఈ గోతిని తీసినట్లు స్థానికులు చెప్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ కోతిని వెంటనే కప్పివేయాలని వారు కోరుతున్నారు.

టీడీపీ నాయకుల హౌస్ అరెస్ట్ దారుణం

విశాలాంధ్ర-రామభద్రపురం: టీడీపీ నాయకుల అరెస్ట్ దుర్మార్గమని, అలాగే సింహాద్రి అప్పన్నను దర్శించుకుందామని తెలుగుదేశం నాయకులు బొబ్బిలి ఇన్చార్జి బేబీ నాయన బయలుదేరి వెళ్లడానికి ప్రయత్నిస్తే పోలీసులు ఆయనపై దురుసుగా ప్రవర్తించి బలవంతంగా జీపులో ఎక్కించుకొని ఎక్కడికి వెళ్తున్నారో చెప్పకుండా తీసుకువెళ్లడం చాలా దారుణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి చింతల రామకృష్ణ ఆరోపించారు. శనివారం మండలంలో ఉన్న తెలుగుదేశం నాయకు లందరినీ హౌస్ అరెస్ట్ చేయడం ఈ దుర్మార్గపు అన్నారు(పభుత్వానికే చెల్లిందని అన్నారు. మండలంలో ఉన్న టీడీపీ నాయకులను సర్పంచ్‌లను ఎంపీటీసీలను హౌస్ అరెస్టులు మంచి పద్ధతి కాదని మండిపడ్డారు. చంద్రబాబు కు జైల్లో జరగరానిది జరిగితే ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

ఎస్సీ వసతిగృహాన్ని ఎంపీపీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తెర్లాం ఎస్సీ వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి ఈ సందర్భంగా పిల్లల హాజరు, మెనూ, స్టాక్ రికార్డులు, వసతిగదులను పరిశీలన చేసి, వ్యాధులు ప్రభలేకాలం కావున పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ద చూపాలని, పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని వసతి గృహ అధికారులకు సూచించారు.

సామాజిక భద్రత కల్పించేలా రుణ ప్రక్రియ జరగాలి

బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి సూచన

సీఎస్ఆర్ కింద రూ.1.97 లక్షల చెక్కును అందజేసిన కెనరా బ్యాంకు

విశాలాంధ్ర-విజయనగరం: రైతులు, చిరు వ్యాపారులు, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల నిర్వాహకులకు చేదోడుగా ఉంటూ సామాజిక భద్రత కల్పించేలా రుణ మంజూరు ప్రక్రియ ఉండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ పేర్కొన్నారు. ఆ దిశగా బ్యాంకర్లు కృషి చేయాలని రుణ ప్రక్రియను సులభతర రీతిలో నిర్వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించాలని, తిరస్కరణకు కాకుండా రుణ మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. జిల్లా త్రైమాసిక బ్యాంకర్ల సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన జరిగింది. రుణ మంజూరు ప్రక్రియ, సామాజిక భద్రత పథకాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, పరిశ్రమల స్థాపనకు బ్యాంకర్ల తోడ్పాటు, ముద్రా, పీఎంజీవై తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో భాగంగా గత త్రైమాసికంలో తీసుకున్న నిర్ణయాలు, అమలు ప్రక్రియ గురించి ఎల్.డి.ఎం శ్రీనివాసరావు వివరించారు. రుణ మంజూరు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావించారు. కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ మాట్లాడుతూ రుణ మంజూరు ప్రక్రియను సులభతర రీతిలో నిర్వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని, సంబంధిత నివేదికను అందజేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. సీసీఆర్సీ కార్డులున్న కౌలు రైతులకు ప్రోత్సాహకర రీతిలో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. దీనికి సంబంధించిన వివరాలను అన్ని బ్యాంకులకు పంపిస్తూ రైతులను నేరుగా బ్యాంకులకు తీసుకెళ్లి రుణాలు ఇప్పించే బాధ్యతను వ్యవసాయ శాఖ తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే జగనన్న తోడు, స్త్రీనిధి పథకం కింద వచ్చే వారికి రుణాలు అందించాలని సూచించారు. ఇటీవల రాజాంలో జరిగిన సంఘటనను పరిగణనలోకి తీసుకొని స్వయం సహాయక సంఘాల సభ్యులకు చెందిన నగదును వారి ఖాతాల్లో మాత్రమే జమ చేయాలని, టీం లీడర్ ఖాతాలో జమ చేయవద్దని పేర్కొన్నారు. బ్యాంకర్లు రైతులు, చిరు వ్యాపారులకు చేదోడుగా ఉంటూ వారికి ఆర్థిక పరమైన విషయాల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

రూ.1.97 లక్షల చెక్కును అందించిన కెనరా బ్యాంకు

స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏసీలు ఏర్పాటు చేసే నిమిత్తం సీఎస్ఆర్ కింద కెనరా బ్యాంకు యాజమాన్యం రూ.1,97,390 విలువ గల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సంబంధిత చెక్కును అందజేయాలని ఎల్.డి.ఎం.కు కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఎల్.డి.ఎం. శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎల్.డి.ఎం. ప్రత్యూష, మెప్మా పీడీ సుధాకర్ రావు, సెంట్రల్ బ్యాంకు సీఈవో జనార్ధనరావు, పిషరీస్ డీడీ నిర్మలా కుమారి, ఏపీడీ సావిత్ర, వ్యవసాయ శాఖ ఏడీ అన్నపూర్ణ, ఆర్బీఐతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు పాదయాత్ర ఆపటం దారుణం

బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బేబీనాయన

విశాలాంధ్ర-మెరకముడిదాం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కు నిరసనగా శుక్రవారం నాడు చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకోవటం అన్యాయం అని తెలుగుదేశం పార్టీ నాయకులు, బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బేబీనాయన అన్నారు. పాదయాత్ర ను నిలుపుదల చేసి కష్టడిలోలోకి తీసుకొని మెరకముడిదాం మండలం బుధరాయవలస పోలీస్‌స్టేషన్ కు బేబీనాయనను డి ఎస్ పి శ్రీధర్, సి ఐ తిరుమల రావు తరలించారు. బేబీనాయన అరెస్టు కు తెర్లాం మాజీ శాసన సభ్యులు తెంటు లక్ష్మ%శీ% నాయుడు, కిమిడి మాలిక్ నాయుడు, మండల జనసేన పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశస్విని గారు తెలుగుదేశం పార్టీ నాయకులు కేటీఆర్ గారు లోక్ సత్తా పార్టీ అధ్యక్షులు బాబ్జి గారు జనసేన పార్టీ నాయకులు పడాల అరుణ్ కుమార్ గారు జనసేన పార్టీ నాయుడు లక్ష్మణరావు తెలుగుదేశం పార్టీ పార్వతిపురం నియోజకవర్గ ఎక్స శాసనసభ్యులు చిరంజీవులు తెలుగుదేశం పార్టీ నాయకులు తాడ్డి సన్యాసి నాయుడు, కెంగువ ధనుంజయ, ఎం. రమణ మోహేన్ రావు శివ డాక్టర్ పి సింహాచలం, బంగారునాయుడు, పి సన్యాసినాయుడు, ప్రజలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బుధరాయవలస స్టేషన్‌వద్ద ప్రజలును ఉద్దేశించి బేబీనాయన మాట్లాడుతూ పోలీసులు అనుమతి తీసుకొని పాదయాత్ర చేసినా కష్టడీ లోకి తీసుకోవటం అన్యాయం అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు కు నిరసనగా బొబ్బిలి నుండి సింహాచలం వరకు పాదయాత్ర చేసి మొక్కు చెల్లించు కోవాలన్న ఉద్దేశంతో శుక్రవారం ఉదయం ప్రారంభించగా పోలీసులు అడ్డుకున్నా రన్నారు. రాజ్యాంగంలో నిరసన అనేది ఒక హక్కు. నిరసన తెలిపితే జీర్ణించుకోలేని, పరిపక్వత లేని ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలించటం మన దురదృష్టం అని ఆయన అన్నారు. పాదయాత్ర విషయం న్యాయ నిపుణులు తో మాట్లాడిన తర్వాత నూరు ఆరైనా, ఆరు నూరైనా పాదయాత్ర చేయటం తధ్యమన్నారు. ఇలా కష్టడీ లోకి తీసుకొని, స్టేషన్ అరెస్టు లు చేసి పాదయాత్ర ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. సంఘీభావం తెలిపిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

పార్వతీపురం మన్యం

జెఎఎస్ లో ఏడు వైద్య పరీక్షలు

మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్దనే ఏడు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని హెల్త్ కార్యదర్శులకు, వాలంటీర్లకు ఆదేశించారు. ఇంటింటికి ఆరోగ్య సర్వేలో ప్రతీ వార్డ్ సచివాయంలో ఎ ఎన్ ఎమ్, ఆశాలు ఒక బృందంగా ఏర్పడి ప్రతీ ఇంటినీ సర్వే నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఇంటివద్ద 7 రకాల వైద్య పరీక్షలు - బీపీ,మధుమేహం, రక్తహీనత, మూత్రం, మలేరియా, డెంగ్యూ, కఫం పరీక్షలు నిర్వహించి వ్యాధి గ్రస్తులను తనిఖీ చేసి పేర్ల జాబితా తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ నెల 30 నుండి ప్రారంభం కానున్న వైద్య శిబిరాలకు ఓపి చీటిలను అవసరమైన అందరికీ అందించాలని ఆయన ఆదేశించారు. శిబిరంలో వైద్య నిపుణులు ఉంటారని, అన్ని మందులు అందుబాటులో ఉంటాయని, శిబిరంలో మరో ఏడు రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాల సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర-బెలగాం: రాష్ట్ర క్యాబినెట్ జీపీఎస్ ను ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ఫ్యాప్టో నిర్ణయం మేరకు ఫ్యాప్టో చైర్మన్ వి. ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం నారన్నాయుడు వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ధనుంజయనాయుడు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ఈ ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరని చెప్పు కుంటున్న ఈ ప్రభుత్వాధినేత విశ్వసనీయత నిలబెట్టుకోవాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేసి ఓపిఎస్ ను సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఫ్యాప్టో నిర్ణయం ప్రాప్తికి రాష్ట్రంలో గల ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ కూడా ఈ నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు ఈనెల 25 వరకు మీరు పని చేసే చోట చేయాలని మరియు రేపు తాలూకా స్థాయిలో నిరసనలు, 25వ తేదీన కలెక్టరేట్ వద్ద నిరసనలు చేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

బేబీనాయన అరెస్టుపై రాస్తారోకో

విశాలాంధ్ర-సీతానగరం: బొబ్బిలి టీడీపీ ఇంచార్జి బేబీనాయన శుక్రవారం తలపెట్టిన పాదయాత్రను నిలుపుదలచేసి ఆయనను ముందుగా అదుపులోకి తీసుకుని పోలీసులు అరెస్టు చేయడంతో మండలంలోని టీడీపీ నాయకులు స్థానిక హనుమాన్ కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ ఆయనకు బెయిల్ మంజూరుకావాలని బేబీనాయన సింహాచలం పాదయాత్రకు అనుమతులు ఇవ్వకపోయినా అరెస్టు చేయడం అన్యాయమని వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు రౌతు వేణు గోపాలనాయుడు, పి ఎస్ ఎన్, సాల హరి తదితర నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని పలువురు టీడిపి నాయకులు,అభిమానులు బేబీనాయనను పరామర్శ చేసేందుకు ఆయనను ఉంచిన బుదరాయవలస పోలీస్ స్టేషన్ కు తరలివెళ్ళారు.

ఉదయపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష : డా. ప్రజ్ఞ

విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఉదయపురం లో శుక్రవారం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి ప్రజ్ఞ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే 15 రోజులు ముందు నుండి మా మహిళా ఆరోగ్య కార్యకర్త, సిహెచ్ఒ, వాలంటీర్ ముందస్తు గృహ సందర్శన చేస్తారు. అలాగే దీర్ఘకాలిక రోగులును గుర్తించి ఉచితంగా పరీక్షలు స్పెషలిస్ట్ వైద్యులు సమక్షంలో చేసి మందులు పంపిణీ చేస్తారని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ నాగేశ్వరరావు, భారతి, ఆరోగ్య సహాయకులు జె. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిను అదుపులోకి తీసుకున్న పోలీసులు



విశాలాంధ్ర-పార్వతీపురం: బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి బేబీనాయన పాదయాత్రకు సంఘీభావం తెలపడానికి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇంచార్జి బోనేల విజయ్‌చంద్రను శుక్రవారం స్థానిక పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని తెలుపుతూ ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ బేబీనాయన సింహాచలం దేవస్థానంకు పాదయాత్రగా వెళ్ళడానికి నిర్ణయించుకున్న తరుణంలో బేబీనాయనకు సంఘీభావాన్ని ప్రకటించడానికి బయలుదేరిన విజయ్ చంద్రను, టీడీపి నాయకులు బార్నాల సీతారాం, బోను చంద్రమౌళి తదితరులను హౌస్ అరెస్టు చేసి తరువాత విడిచిపెట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి విజయ్ చంద్ర మాట్లాడుతూ మచ్చలేని చంద్రబాబును అక్రమ అరెస్టు చేసి, రిమాండుకు తరలించడం అన్యాయమని తెలిపారు. ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రక రకాల కేసులు పెడుతున్న వైఎస్సార్సీపీకు రానున్న సాధారణ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు.

మక్కువ మండలంలో జగనన్నకు చెబుదాం జెకెసిలో 97 అర్జీలు

విశాలాంధ్ర-మక్కువ: మండలంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 97 అర్జీలు అందాయి. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం మక్కువ మండలంలో జరిగింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ , జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రెవిన్యూ, ఇపిడిసిఎల్ సంబంధిత సమస్యలపై ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందుతున్న వినతులు పట్ల శ్రద్ధ వహించి, తక్షణ పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అందుతున్న అర్జీలకు పక్కాగా పరిష్కారం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన పలు వినతులు ఈ విధంగా ఉన్నాయి. మక్కువ మండలం పనసభద్ర గ్రామం నుండి దీసరి చిన్న తమ గ్రామంలో ప్రస్తుతం ఉన్న చిన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు బదులు పెద్ద ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఖయిరు వలస, పీడ్లవలస, సెంగంవలస గ్రామాల్లో మా తాతకు సంబంధించిన భూములు ఉన్నాయని, ఆయనకు గల వారసులలో ఇద్దరు జీవించి ఉన్నారని వారిలో ఒకరు మొత్తం భూములు పంపకం చేయడం లేదని, ఆస్తుల పంపకం గూర్చి అడిగితే దాడులు చేస్తున్నారని, న్యాయం చేయాలని కోరుతూ ఖయిరు వలసకు చెందిన వెన్నెల నాగేశ్వర రావు, ఈశ్వర రావు అర్జీని సమర్పించారు. దబ్బగెడ్డ గ్రామానికి చెందిన ఇప్పాకుల మురళి తమ భూ సమస్య పరిష్కారించాలని, ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. మార్కొండపుట్టు గ్రామానికి చెందిన అల్లు గౌరు నాయుడు పాస్ బుక్ మంజూరు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. మార్కొండపుట్టు గ్రామానికి చెందిన బొంగు పాప తనకు మూడవ విడత ఇంటి నిర్మాణం బిల్లు అందలేదని, సమస్యను పరిష్కరించాలని కోరారు. సన్యాసిరాజుపురంకు చెందిన బొత్స ప్రకాష్ పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. శాంతపురంకు చెందిన పాటూరు రవణమ్మ తన భూ సమస్య పరిష్కరించాలని కోరారు. బందలుప్పి గ్రామానికి చెందిన మత్స శివ అర్జీని సమర్పిస్తూ అనువంశికంగా వస్తున్న భూమిని ఇతరులు ఆక్రమించారని, సమస్యను పరిష్కరించాలని కోరారు. పెదబంటు గ్రామానికి చెందిన వై.అన్నపూర్ణమ్మ తన భూమిని కొంత మంది ఆక్రమించారని, సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీని సమర్పించారు. మడవలస గ్రామానికి చెందిన మెళ్ళక కుసుమ తమ గ్రామంలో వ్యవసాయ బావి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లక్ష్మీపురంకు చెందిన తంగుడు సుజాత మక్కువ పరిధిలోగల 101, 103 సర్వే నంబరులో భూమి పాసు పుస్తకం సమస్య పరిష్కరించాలని కోరారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పశుసంవర్ధక అధికారి రత్నాకర్, జిల్లా విద్యా శాఖ సహాయ సంచాలకులు ఎం.రమా జ్యోతి, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కె. శ్రీనివాస రావు, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు, ఇపిడిసిఎల్ ఇఇ కిషోర్, జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగు అధికారి ఎల్ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎం.జేమ్స్, జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ యు సాయి కుమార్ మక్కువ ఎంపీడీవో సూర్యనారాయణ మక్కువ తాసిల్దారు సూర్యనారాయణ సర్పంచులు ఎంపిటిసిలు అన్ని రంగాల ఉద్యోగస్తులుతదితరులు పాల్గొన్నారు.

కెమికల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలి

రైతుల డిమాండ్

విశాలాంధ్ర-కొమరాడ: మండలంలోని గంగిరేగివలస పంచాయతీ జంజావతి దగ్గర ఉన్న కెమికల్ ఫ్యాక్టరీ ఉన్న అనుమతులు రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గంగ రేకువలస పంచాయతీ చిన్న పలుకువలస రెవెన్యూ పరిధిలో జంఝావతి డ్యాం సమీపంలో ఏర్పాటుచేసిన కెమికల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ రైతులు నిరసన తెలిపారు. కెమికల్ ఫ్యాక్టరీ ద్వారా జరుగుతున్న కాలుష్యాన్ని నష్టాన్ని రైతులు వివరించారు. ఈ సందర్భంగా రైతులు శుక్రవారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రైతు ఎం వెంకట నాయుడు ఎం సత్యనారాయణ రైతులు మాట్లాడుతూ తక్షణమే కెమికల్ ఫ్యాక్టరీ ఉన్న అనుమతులు తక్షణమే రద్దు చేయాలంటూ లేకుండా అభిప్రాయ సేకరణ జరగకుండా కెమికల్ ఫ్యాక్టరీ గత నాలుగు సంవత్సరాలుగా నిర్మించి పురుగుల మందులు రసాయనాలు తయారు చేస్తున్నారని తెలిపారు. దీంతో చుట్టుపక్కల ఉన్న పంట పొలాల రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టకుండా తప్పుడు అనుమతులతో ఎరువులు కెమికల్ మందులు తయారు చేయడంతో సమీప పంట పొలాలన్నీ నష్టం జరుగుతుందని తెలిపారు. పొలాల్లో ఎటువంటి పంటలు వేసిన అన్ని నష్టపోతున్నాయని పంట పొలాల్లో పనులు చేయాలన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మెరవైపు కెమికల్ ఫ్యాక్టరీ పక్కనే ఉన్న చెరువుల కూడా కెమికల్ ఫ్యాక్టరీ వ్యర్థాలు చెత్తాచెదారం పడేయడంతో చెరువులో ఉన్న నీరు అంతా పూర్తిగా కొలుషితం అవుతుందనీ అన్నారు. చెరువు ఆయకట్టు సుమారు 40 ఎకరాల వరకు పంటలు నీరు కలుషితమవడంతో పంటలన్నీ నష్టం జరుగుతుందన్నారు. కనీసం ఆ నీటితో పండిన పంటలు ధాన్యం కూడా తినలేని పరిస్థితి ఏర్పడింది అన్నారు. కొన్ని మందులకే అనుమతులు ఇచ్చినప్పటికీ వారు అక్రమంగా అనేక రకాల మందులు తయారుచేసి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నట్లు రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు పర్యటించి ఫ్యాక్టరీ అనుమతులు రద్దుచేసి ఈ ప్రాంత రైతులను కాలుష్యాన్ని కాపాడాలని, రైతులు కోరారు లేదంటే భవిష్యత్తులో తీవ్ర ఆందోళనలు చేస్తామని రైతులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు మరి చర్లసింహాచలం అల్లు శంకర్రావు కందుల పాటి సాయిబాబా మరి సరళవెంకట్ నాయుడుశెట్టి శ్రీరామ్ శ్రీరామ్ మరి సరళ సత్యనారాయణ మెడిసర్ల పెద్ద సింహాచలం దొంకాడశంకర్రావు దొంకాడ హరి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, దోమల వ్యాప్తిని అరికట్టాలి

విశాలాంధ్ర-బెలగాం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి,దోమల వ్యాప్తిని నివారించే దిశగా అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సీతానగరం మండలం కోటసీతారాంపురం గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటానికి ఆస్కారం ఉన్న పాడైన వస్తువులు, కొబ్బరి బొండాలు, ఉపయోగంలో లేని రుబ్బురోళ్ళు,ప్లాస్టిక్ వస్తువులు, కుండీలు, టైర్లు మొదలగు వాటిని సిబ్బందితో కలసి పరిశీలించి, నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలో జ్వరాలు ఏమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు ఎక్కువకాలం నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా మలేరియా,డెంగ్యూ, తీవ్రమైన జ్వరాలు ప్రబలుతాయని వీటి నివారణ దిశగా వైద్య సిబ్బంది, తదితర శాఖల సమన్వయంతో ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమల వ్యాప్తి తగ్గి, ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది శాంతమ్మ, దివ్య, ఆశాకార్యకర్త, స్థానికులు పాల్గొన్నారు.

బేబీనాయనను పరామర్శ చేసిన మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు

విశాలాంధ్ర-సీతానగరం: బొబ్బిలి టీడీపీ ఇంచార్జి బేబీనాయన శుక్రవారం నిర్వహించ తలపెట్టిన పాదయాత్రకు అనుమతిలేదని తెలియజేసి, ఆయనను బొబ్బిలి కోటలో అరెస్టుచేసి అక్కడ నుండి బుదరాయవలసకు తీసుకొని వెళ్లడంతో రెండు జిల్లాల టీడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పోలీస్ స్టేషన్ కు తరలివెళ్లి పరామర్శ చేశారు.పార్వతీపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మజ్జి కృష్ణ మోహన్, మజ్జి వెంకటేష్, మజ్జి రాజా తదితర నాయకులు, కార్యకర్తల అభిమానులువెళ్లి పరామర్శ చేశారు.

గణేష్ ఉత్సవాల్లో లక్ష బిల్వపత్రి పూజ

విశాలాంధ్ర-బెలగాం: గణపతి పంచ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా స్థానిక పాత బస్టాండ్ హోటల్ శ్రీకాంత్ వెనుక గల ఎస్ఎన్ఎం నగర్ శ్రీ షిర్డీ సాయి ధ్యాన మందిరంలో ఎస్ఎన్ఎం ఎస్ఎఫ్ఎ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం లక్ష బిల్వపత్రి పూజను 55మందితో (26మంది దంపతులు) నిర్వహించారు. పూజకు కావలసిన సామగ్రిని కాలనీ గౌరవాధ్యక్షులు జల్లు వెంకటేశ్వరరావు (బాబ్జి), జల్లు వినయ్, మధులిక దంపతులు పూజలో పాల్గొన్న ముత్తైదువులకు పసుపు, కుంకుమలు పంపిణీ చేశారు. పూజ అనంతరం మధ్యాహ్నం సుమారు 200 మందికి జల్లు వెంకటేశ్వరరావు (బాబ్జి) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్ష బిల్వపత్రిని బొడ్డు రాజు సమకూర్చారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ లక్ష బిల్వపత్రి పూజలో పాల్గొన్న భక్తులు అందరికీ గణనాధుని యొక్క దివ్యాశీస్సులు సంపూర్ణంగా ఉండాలని ఆయన అన్నారు. ఇదేవిధంగా ప్రతీ యేటా మనఅందరం కలసి మెలసి ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని కోరారు. సాయంత్రం ధ్యాన మందిరం ప్రాంగణంలో జానకి రమణ భజన మండలి వారు కోలాటం ఆడారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బేబీ నాయన సింహాచలం పాదయాత్రని అడ్డుకోవడం దురదృష్టకరం

జనసేన నాయకులు గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బొబ్బిలి నియోజకవర్గం టీడీపీ ఇన్ఛార్జి బేబి నాయనను ముందస్తుగా అరెస్టు చేసి పాదయాత్రని అడ్డుకోవడాన్ని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు. చంద్రబాబు నాయుడుకు వైసీపీ ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా పెడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి లభించాలని కోరుకుంటూ.. బొబ్బిలి నుంచి సింహాచలం దేవస్థానం వరకూ బేబీనాయన పాద యాత్ర వెళ్ళడానికి పోలీసులకు ఒక అర్జీ పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఆ పాదయాత్ర మొక్కును తీర్చుకోకుండా ముందస్తుగా అరెస్టు చేయడాన్ని పోలీసుల దుశ్చర్యగా భావిస్తున్నామన్నారు. ఎక్కువమంది వెళ్ళడానికి అనుమతి ఇవ్వడానికి ఇబ్బంది అయితే ఒక్కడిన్నైనా నడిచి వెళతానని బేబినాయన చెప్పినా అనుమతి ఇవ్వకపోవడం బాధకరమన్నారు. ఆయనను ఆపే అధికారం పోలీసులకు ఎవరిచ్చారని జనసేన పార్టీ తరపున ప్రశ్నిస్తున్నామన్నారు. 144 సెక్షన్, సెక్షన్ 30 అమలులో వుంటే జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా వైకాపా బైక్ ర్యాలీకి ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. వైసీపీ వారికి ఒక న్యాయం, వేరేవారికి మరో న్యాయమా అని నిలదీశారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి సైకోలా వ్యవహరిస్తూ నియంత పాలన చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రమంతటా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న సమయంలో 144 సెక్షన్, సెక్షన్ 30 విధించడం దారుణమన్నారు. వేరే మతానికి చెందిన జగన్మోహన్‌రెడ్డికైతే గణేష నవరాత్రులంటే ఏమిటో తెలియదని, ఈ సమయంలో 144 సెక్షన్, సెక్షన్ 30 విధించకూడదని జగన్మోన్‌రెడ్డికి సూచించాలనే ఇంగిత జ్ఞానం ఆ పార్టీ నేతలకు లేకపోవడం విచారకరమన్నారు. బేబి నాయన అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయనను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ రాక్షస పాలనను అంతం చేయడానికి జనసేనాని పవన్ కళ్యాణ్ ఒక అడుగు ముందుకేసి చక్కటి నిర్ణయం తీసుకున్నారన్నారు. పవన్ కళ్యాణ్ నిర్ణయంపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారన్నారు. వైకాపా ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గరపడ్డాయని, త్వరలోనే ప్రజా పాలన వస్తుందని వ్యాఖ్యానించారు.

రాయుడుపేట - చలుమూరివానిపాలెం రహదారి పూర్తయ్యేనా?

గోతుల మయంతో అవస్థలు పడుతున్న జనం

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-వేపాడ: ఏళ్ళు గడుస్తున్నా మండలంలోని రాయుడుపేట-చలుమూరివానిపాలెం రోడ్డు పనుల్లో కదలిక లేదు. గత ప్రభుత్వ హయాంలో తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికి చిన్న వివాదాన్ని పెద్ద షాకుగా చూపి వేపాడ-వావిలపాడు రోడ్డు నుంచి రాయుడుపేట వరకు తారు రోడ్డు నిర్మించి మిగిలిన బాగాన్ని నిర్మించకుండా అధికారులు చేతులెత్తేశారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటికి పాలకులు ఈ రోడ్డు వంక కన్నెత్తయినా చూడలేదు. అప్పట్లోనే రోడ్డు ఫార్మేషన్ జరిగినప్పటికి అప్పటి పాలకులు గాని వైసీపీ పాలకులు గాని పట్టించుకోక పోవడంతో ఈ రోడ్డు మీదుగా నిత్యం రాకపోకలు సాగించే నల్లబిల్లి, చిన నల్లబిల్లి, కొత్తూరు, భోజంకివానిపాలెం, రాయుడుపేట గ్రామస్తులు, విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు. రోడ్డంతా నిలువెత్తు గోతులు ఏర్పడడం, వర్షాలు పడి గోతుల్లో నీరు చేరడం వల్ల ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించేందుకు నరకం చూస్తున్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్నామని చెబుతున్న పాలకులు చిన్నపాటి రోడ్లను కూడా పట్టించుకోకపోవడం విచారకరం. మండలాభివృద్ధికి ప్రధానమైన సోంపురం -ఆనందపురం రోడ్డు విస్తరణ ఎంత అవసరమో మండలంలోని అంతర్గత రోడ్ల అభివృద్ధి కూడా అంతే అవసరమన్న విషయాన్ని పాలకులు గ్రహించి రాయుడుపేట - చలుమూరివానిపాలెం రోడ్డు అభివృద్ధి కూడా అంతే ముఖ్యమని పాలకులు గ్రహిస్తే మంచిదే.

జిపిఎస్ ను ఎట్టి పరిస్థితులోను అంగీకరించం...

యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-బెలగాం: యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సం.లు కావస్తుంది. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాల రాష్ట్ర ప్రచార జాత శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నకు చేరుకుంది. ఈ జాత నుద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వారం రోజులలో సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ తీసుకు వస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు సిపిఎస్ కి ప్రతిరూపమైనటువంటి జిపిఎస్ తీసుకురావడమంటే ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేయడమేనని అన్నారు. యుటిఎఫ్ ఆవిర్భవించిన 50 సం.లలో ఉపాధ్యాయుల సంక్షేమానికి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుట కోసం ఉపాధ్యాయులందరినీ ఐక్యపరుచుట కోసం కృషి చేసిందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, ఎస్. మురళీ మోహనరావు, పి. మోహనరావు మాట్లాడుతూ యుటిఎఫ్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహలతో పని చేస్తుందని అందుకే ఉపాధ్యాయు లందరూ యుటిఎఫ్ ని ఆదరిస్తున్నారని అన్నారు. ఈ జాత 29వ తేదీ వరకు జరుగుతుందని, అక్టోబరు 1వ తేదీన విజయవాడలో 10 వేల మందితో స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలు జరుగుతాయని ఈ సభను జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ జాత పార్వతీపురం బాస్కర్ కాలేజ్ నుండి బైక్ ర్యాలీతో ప్రారంభమై స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద యుటిఎఫ్ పతాక ఆవిష్కరణతో ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి. రమేష్, కె. విజయ్ కుమార్, వి. జ్యోతి, కోశాధికారి కె. మురళి జిల్లా కార్యదర్శులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో అన్న సంతర్పణలో పాల్గొన్న జమ్మాన

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాలు కూడా జరిగి పెద్దఎత్తున భక్తులు పాల్గొని వినాయకుని ప్రసాదాలు స్వీకరించారు. పలు గ్రామాల్లో వినాయకునికి కుంకుమ పూజలు,పాలాభిశేఖం నిర్వహించారు. సీతానగరం, అప్పయ్యపేట,చినభోగిలి, ఇప్పలవలస, పెదంకలం, గాదెలవలస తదితర గ్రామాల్లో పెద్దఎత్తున అన్న సంతర్పణ కార్యక్ర మాలు జరిగాయి. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

శాసనమండలిలో టీడీపీ సభ్యుల ప్రవర్తనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీలు, సభ్యులు ప్లకార్డులు ప్రదర్శన

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలలో రెండవరోజైన శుక్రవారం స్కిల్ డెవలప్ మెంట్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా టీడీపీ సభ్యులు సభా కార్యకలాపాలకు సృష్టిస్తున్న అడ్డంకులకు వ్యతిరేకంగా పర్యాటక శాఖామంత్రి ఆర్కే రోజాతో పాటు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్సీ పి.వి.వి. సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు), పలువురు సభ్యులు శాసనమండలిలో ప్లకార్డులను శుక్రవారం ప్రదర్శించినట్లు ఎమ్మెల్సీ రఘురాజు స్థానిక విలేకరులకు ఫోన్ ద్వారా తెలియజేసారు. టీడీపీ సభ్యులు సభల్లో నిబంధనలను బేఖాతరు చేస్తూ మితిమీరి వ్యవహరిస్తున్నారారని, ప్రజాధనం వృధా అవుతోందని ఎమ్మెల్సీ రఘురాజు ఆవేదన వ్యక్తం చేశారు.

26న కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు వేలం

సబ్ ఇన్స్‌స్పెక్టర్ నీలకంఠారావు

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో నాటుసారా అక్రమంగా రవాణా చేసి పోలీసులకు పట్టుబడిన వాహనాలకు తే 26.09.2023 దిన సీతంపేట పోలీస్ స్టేషన్ లో ఉదయం 10 గంటలకు పాలకొండ డిఎస్పి జీవీ కృష్ణారావు సమక్షంలో వేలం వేయబడును. కావున ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొనగలరని తగిన రుసుము చెల్లించి వాహనాలు పొందవచ్చు అని సబ్ ఇన్స్పెక్టర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

బేబి నాయన పాదయాత్రకు వెళ్ళనీయకుండా గొంప క్రిష్ణ కు హౌస్ అరెస్టు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : బొబ్బిలిలో జరుగుతన్న పాదయాత్రకి సంఘీభావంగా తెలపడానికి వెళ్లనివ్వకుండా శృంగవరపుకోట యువనేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణను ఎస్.కోట పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణ స్థానిక విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జి బేబినాయన బొబ్బిలి నుంచి సింహాచలం వరకు పాదయాత్రకు పిలుపునివ్వగా పాదయాత్రకు అనుమతి లేదు అంటూ టీడీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేయడం జరుగుతోందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక చర్య అన్నారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు చేస్తున్న శాంతియుత ర్యాలీలు, పాదయాత్రలకు ప్రభుత్వం, పోలీసు అధికారులు ఇవ్వాలని గొంప కృష్ణ డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులు అన్యాయం



విశాలాంధ్ర-తెర్లాం: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలియ జేస్తూ బొబ్బిలి నుంచి సింహాచలం వరకు పాదయాత్ర చేపడతాం అని బేబీ నాయన ప్రకటించిన నేపథ్యంలో ఈయనకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున ను తెర్లాంలో అదుపులోకి తీసుకున్నారు. అలాగే తెర్లాం పోలీసులు. ఈయన తో పాటు తెర్లాం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నర్సుపల్లీ వెంకట నాయుడు, నర్సుపల్లి వెంకటేశ్వరరావు, తెర్లాం సర్పంచ్ బోనెల రూప, మర్రాపు యుగంధర్, మర్రాపు శంకర్రావు వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం కార్యకర్తలను పోలీసుస్టేషన్ ఆవరణలో ఉంచారు. టిడిపి నాయకులు ఎటువంటి అల్లర్లు చేయకుండా బొబ్బిలి సి ఐ,4ఎస్సైలు, చీపురుపల్లి సిఐ పటిష్ఠమైన బందోబస్తుతో వీరిని అదుపులో ఉంచారు. అనంతరం సాయంత్రం 3:00 గంటల ప్రాంతంలో తెర్లాం పోలీసుస్టేషన్ లో అదుపులో ఉన్న కిమిడి నాగార్జున ను, టీడీపీ కార్యకర్తలను బేబినాయన కలిసి చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేశారని, ఇది ముమ్మాటికీ అన్యాయం అని బేబినాయన అన్నారు. అనంతరం తెర్లాం ఎస్ఐ రమేష్ నాయుడు తో మాట్లాడి తన పార్టీ నాయకులను, కార్యకర్తలను విడిచిపెట్టేలా చేశారు.

బాలగుడబలో బాబుతో నేను కార్యక్రమం

విశాలాంధ్ర -పార్వతీపురం: పార్వతీపురం నియోజకవర్గంలోని బాలగుడబ గ్రామంలో టీడీపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర శుక్రవారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.టీడీపి అదినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ వారంతా దీక్షలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, కోరాడ నారాయణరావు,మువ్వల భాస్కరరావు, మువ్వల పాదాల నాయుడు,మహిళలు కార్యకర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కృష్ణపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు.

బేబీ నాయనకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి అరుణ

విశాలాంధ్ర-గజపతినగరం : తెలుగుదేశం పార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ వి ఎస్ కే కె రంగారావు బేబీ నాయన ను శుక్రవారం బుధరాయవలస పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి జనసేన నాయకురాలు పడాల అరుణ వెళ్లి సంఘీభావం తెలిపారు బొబ్బిలి నుండి సింహాచలం కు పాదయాత్ర చేపడుతున్న సందర్భంగా పోలీసులు అతను అరెస్ట్ చేసి బుధరాయవలస పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ కార్యక్రమంలో జనసేన గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు జనసేన నాయకులు శరత్ చంద్ర త్రివేది యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు:

చినదుంగాడలో అన్నసమారాధన

విశాలాంధ్ర -వేపాడ: మండలంలోని వీలుపర్తి శివారు చినదుంగాడ గ్రామంలో శ్రీ గణేష్ నిమజ్జ నోత్సవం శుక్రవారం వేడుకగా నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం 6గంటల నుంచి వినాయకుడిని గ్రామంలో ఊరేగింపు జరిపి అనంతరం అనుపు మహోత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమం లో వీలుపర్తి గ్రామ సర్పంచ్ భర్త శానాపతి అప్పారావు, కొప్పల అప్పారావు, ఉగ్గిన ఈశ్వరరావు, గ్రామంలోని యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాగార్జునను అరెస్ట్ చేసిన పోలీసులు

బొబ్బిలి వెళ్లనివ్వకుండా పోలీసు వాహనంలో తెర్లాం పోలీస్‌స్టేషన్ తరలింపు

మద్దతు తెలియజేసిన జనసేన నాయకులు

ప్రభుత్వం గద్దె దిగాల్సిందే: నాగార్జున

వైసిపి పాలనలో దేవాలయాలకు వెళ్ళకూడదా?

విశాలాంధ్ర- చీపురుపల్లి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బొబ్బిలిలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన చేపట్టదలచిన పాదయాత్ర ప్రారంభోత్సవానికి చీపురుపల్లిలో బయలుదేరిన విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జునను ఆయన నివాసం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నాగార్జున బొబ్బిలి వెళ్తారన్న సమాచారం నేపథ్యంలో పోలీసులు తెల్లవారి ఐదు గంటల నుంచి ఆయన నివాసం వద్ద భారీగా మోహరించారు. ఇంటి నుంచి బొబ్బిలి బయలుదేరి వెళుతుండగా పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బొబ్బిలి వెళ్లడానికి వెళ్లేదని అన్నారు. నేను వెళ్లే తీరాల్సిందేనని దయచేసి అడ్డుకోవద్దని, ఇబ్బంది కలిగించద్దని కలిగించద్దని నాగార్జున విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో పోలీసులు ఆయన్ని బలవంతంగా పోలీస్ వాహనాలు ఎక్కించి చీపురుపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు. స్టేషన్లో ఉంచితే... పార్టీ నాయకులు తరలివస్తే ఇబ్బంది ఏర్పడుతుందని ఉద్దేశంతో పోలీసులు ఆయన్ని తెర్లాం పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. ఈ పరిస్థితుల నుంచి రాష్ట్రం బయటపడాలంటే జగన్మోహన్ రెడ్డి గద్దె దిగి, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిందేనని అన్నారు. కనీసం గుడికి వెళ్లి పూజ చేసుకోవడానికి పోలీసులు ఆంక్షలు విధించడం దారుణం అని అన్నారు. బేబీనాయన చేసిన తప్పేంటి అనే ప్రశ్నించారు. వైసీపీ పాలనలో దేవాలయాలకు కూడా వెళ్లడానికి వీలు లేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలకు హక్కులు లేవా అని ధ్వజమెత్తారు.

మద్దతు తెలియజేసిన నాయకులు

తెర్లాం పోలీస్ స్టేషన్లో ఉన్న నాగార్జునకు టిడిపి,జనసేన నాయకులు మాజీ మంత్రి పడాల అరుణ,మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు,పాలవలస యశస్వికిమిడి రామ్ మల్లిక్, బాబు పాలూరి,విసినిగిరి శ్రీనివాసరావు,కంది చంద్రశేఖర్, తదితరులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన, టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేసిందని అన్నారు. కార్యక్రమంలోనర్సుపల్లి వెంకట నాయుడు,పైల బలరాం, సారేపాక సురేష్ బాబు,దన్నాన రామచ%శీ%ద్రుడు, నర్సుపల్లి వెంకటేష్ , మార్రపు యుగంధర్,శనపతి శ్రీను, మహంతి రమణ మూర్తి,రెడ్డి శంకర రావు, బోనెల రూప, రెడ్డి లక్ష్మణరావు, మీసాల శ్రీధర్ నాయుడు,చోడవరపు బంగారు నాయుడు,మీసాల కాశీ, చల్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ నిరసన

దత్తిరాజేరు: మండలం పరిషత్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు పడాల అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా బొబ్బిలి టిడిపి ఇంచార్జి బేబీనాయన బొబ్బిలి నుండి సింహాచలం కు పాద యాత్రను బగ్నం చేసి అరెస్ట్ చేసినందుకు నిరసన గా ఆయన కు మద్దతు తెలుపుతూ ఈ నిరసన తెలియజేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు చప్ప అప్పారావు, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాధం, మామిడి దుర్గాప్రసాద్,పడాల శరత్ చంద్ర, సారికి మురళి, మహేష్, రామారావు, యస్వంత్, త్రివేది తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీలను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలోని పనిచేస్తున్న అంగన్వాడీలను కంబద్దీకరించాలని ఎ ఈ టియుసి గౌరవ అధ్యక్షులు దేగల అప్పలరాజు డిమాండ్ చేశారు. వియ్యం పేట పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి లకు ఈనెల 25వ తారీకున విజయవాడలో తలపెట్టిన ధర్నాకు ఒకరోజు సెలవు మంజూరు చేయాలని కోరుతూ వియ్యంపేట ప్రాజెక్టు డైరెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏఐటీయూసీ సిఐటియు యూనియన్ సంఘం ఆధ్వర్యంలో ధర్నాకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను అన్ని సంఘాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు డి. రమని, పి లక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల ఇంటిముంగిటకే వైద్య సేవలు

ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

వలంటీర్ల ఖాళీలు ఎప్పటికప్పుడు భర్తీ

జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజల ఆరోగ్య పరిరక్షణే పరమావధిగా, ఇంటింముంగిటకే వైద్య సేవలను అందించే మహత్తర లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి రూపొందించారని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రెండు జిల్లాల వివిధ శాఖల జిల్లా అధికారులు, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఇఓపిఆర్‌డిలతో జెడ్‌పి సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష, పింఛన్లు, ప్రాధాన్యతా భవనాల నిర్మాణం, గడప గడపకు మన ప్రభుత్వం, వలంటీర్ల ఖాళీలు, పంచాయితీ శాఖ కార్యక్రమాలపై సమీక్షించారు. ఆయా అధికారుల ద్వారా సంబంధిత ప్రగతి నివేదికలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష అత్యంత ప్రాధాన్యతతో కూడిన ప్రతిష్టాత్మక కార్యక్రమంగా పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 30 నుంచి ప్రారంభమయ్యే వైద్య శిబిరాలను, అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. . సుమారు 105 రకాల మందులను ఉచితంగా ఇవ్వడమే కాకుండా, 14 రకాల వైద్య పరీక్షలను శిబిరాల్లో నిర్వహించడం జరుగు తుందని చెప్పారు. అవసరమైన ప్రతీ ఒక్కరికీ వైద్య సేవలను అందించాలని ఆయన సూచించారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సామాజిక పింఛన్ ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఆధార్ కార్డుల్లో పొరపాటున వయసు తక్కువగా నమోదైన వారు దరఖాస్తు చేసుకొంటే, వారికి మెడికల్ బోర్డు ద్వారా వయసు నిర్ధారించి, అర్హత ఉన్నవారికి పింఛన్ మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వంతో సహా అన్ని ప్రభుత్వ భవనాలు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని కోరారు. ఇంజనీరింగ్ సహాయకుల సేవలను వినియోగించుకోవాలని, బిల్లులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని సూచించారు. నిధులకు ఎక్కడా ఇబ్బంది లేదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. వలంటీర్ల ఖాళీలను ప్రతీవారం భర్తీ చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. వారంలో కనీసం మూడు రోజులపాటు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఛైర్‌పర్సన్ సూచిం చారు. సమావేశంలో జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, విజయనగరం, పార్వతీపురం జిల్లాలకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోరుతూ చలో విజయవాడ

విశాలాంధ్ర-గజపతినగరం : అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం జూలై 10 11 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటలు ధర్నా కార్యక్రమం చేసిన తమ సమస్యలు పరిష్కారం కానందున ఈ నెలలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 25వ తేదీన విజయవాడలో జరుగు మహాధర్నాలో పాల్గొనడానికి సెలవు కోరుతూ శుక్రవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గజపతి నగరం సిడిపిఓ కు మాస్ లీవ్ లెటర్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వి లక్ష్మి ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎం సుభాషిని గజపతినగరం సెక్టార్ లీడర్ నాగమణి పాల్గొన్నారు

ప్రభుత్వ విద్యా రంగాన్ని బ్రష్టు పట్టించే ఎన్ఈపి నీ రద్దు చేయాలి

యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వ విద్యారంగాన్ని బ్రష్టు పట్టించే ఎన్ ఈ పి ని రద్దు చేయాలని, యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం యుటిఎఫ్. చేపట్టిన స్వర్ణోత్సవ ప్రచార యాత్రకు స్థానిక కలెక్టరేట్ ఎదుట పూలే విగ్రహం వద్ద ఘన స్వాగతం పలికారు. ముందుగా యు టి ఎఫ్. సీనియర్ నాయకులు. డి.రాము యు టి ఎఫ్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యు టి ఎఫ్ ఆవిర్భవించి 49 వసంతాలు గడిచిందని. చెన్నుపాటి ఆశయం, వెంకటస్వామి సారధ్యం, రామిరెడ్డి ఆచరణ, నాదెళ్ల, మైనేని, వత్సవాయి, గంగిశెట్టి, పోలిశెట్టి వంటి మహనీయుల త్యాగాలతో నిర్మించిన ఉద్యమ సంఘం మన సంఘం అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా వుండాలని దానికోసమై ఉద్యమించాలని ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిన సంఘం. విచ్చిన్న వాదాలకు, వేర్పాటు, నిరంకుశ విధానాలకు ఎదురొడ్డి నిలబడ్డ సంఘం యుటియఫ్ అన్నారు. అనతికాలంలోనే ప్రాంతీయ, మేనేజ్ మెంట్ల అడ్డుగోడలు బద్దలుకొట్టి అన్ని కేడర్ల వారిని ఐక్యపరచి ఒకే గొడుగు క్రిందకు తీసుకువచ్చి రాష్ట్ర వ్యాప్త సంఘంగా ఎదిగిందన్నారు. ఈ 49 సం॥ల కాలంలో విద్యారంగ వికాసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో స్వతంత్ర ఉద్యమాల్ని ఎన్నో ఐక్య ఉద్యమాలను చేపట్టింది. రీ గ్రూపింగ్ స్కేల్స్, ఆటోమాటిక్ అడ్వాన్సుమెంట్ స్కీమ్, ఎయిడెడ్ టీచర్ల డైరక్ట్ పేమెంట్, మున్సిపల్ టీచర్లకు 010 పద్దు ద్వారా జీతాలు, డిడిఓ పవర్స్ సాధన, అప్రంటీస్ విధానం రద్దు, బదిలీల కౌన్సిలింగ్ వంటి పోరాటాలలో అగ్రభాగాన నిలిచిందన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో అగ్రభాగాన ఉండటమే కాదు ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారికి ఆర్థిక, హార్దిక సహాయం అందించిన ఏకైన సంఘం యుటియఫ్ అన్నారు. నేడు జాతీయ విద్యా విధానం రద్దు, పాతపెన్షన్ సాధన, రాష్ట్రంలో విద్యారంగ సంస్కరణలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు రూపొందించుకుని పోరాటాలు చేస్తున్నామని. ఈ 50 సంవత్సరాల కాలంలో ఎన్నో హక్కులని సాధించామన్నారు. వీటన్నిటిని పునఃశ్చరణ చేసుకునేందుకు వేదికగా 2023 అక్టోబర్ 1వ తేదీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ, కానూరు, విజయవాడలో స్వర్ణోత్సవాల ప్రారంభ సభ జరుగనుంది. ఈ వేడుకలకు యుటియఫ్ సీనియర్ నాయకత్వంతోబాటు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రొ॥ కె. నాగేశ్వర్, తెలకపల్లి రవి వంటి ప్రముఖులు హాజరు కానున్నారు. కావున ప్రతి జిల్లా నుండి సభ్యులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపనిచ్చారు.కార్యక్రమం అధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి జెఏవిఆర్ కె ఈశ్వరరావు వ్యవహరించగా, గౌరవ అతిధులు రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా,రాష్ట్ర కార్యదర్శి రెడ్డి. మోహనరావ్, జిల్లా అధ్యక్షులు ఏ. రమేష్ పట్నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.విజయగౌరి, సీనియర్ రాష్ట్ర నాయకులు డి.రాము, జిల్లా సహఅధ్యక్షులు వి.ప్రసన్నకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ల శ్రీనివాసరావు, కిలాడ అప్పారావు, తిరుపతి నాయుడు, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి ఏం సాధిస్తారు..?

నియోజవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : నలభై సంవత్సరాల అనుభవం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి ఏం సాధిస్తారని టీడీపీ ఎస్.కోట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వైసీపీ ప్రభుత్వ పెద్దలను ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ ఎస్.కోటలోని దారగంగమ్మ ఫంక్షన్ హాల్ ఆవరణలో 'బాబుతో నేను' 10వ రోజు సామూహిక రిలే నిరాహార దీక్షలో టీడీపీ మహిళా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ దీక్షలో విశాఖ టీడీపీ పార్లమెంటరీ తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి, రామయ్యపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, చంద్రంపేట గ్రామ మహిళలు చొక్కాకుల మీనాక్షి, చొక్కాకుల దేముడమ్మ, జామి గ్రామ బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు లోకవరపు ఉమామహేశ్వరీ, వర్రి లక్ష్మీ, కొట్టాన లక్ష్మి, సిరిపల్లి దేవి, కొయ్యాడ ఎర్నమ్మ, ఎస్.కోట తెలుగుమహిళ మిర్తిపాటి ధనలక్ష్మి దీక్షలో కూర్చున్నారు. టీడీపీ మహిళా నాయకులందరూ సంతకాలు చేసి, చంద్రబాబునాయుడుకి మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కుట్రతోనే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసు బనాయించి జైలులో పెట్టారని విమర్శించారు. కోర్టు కేసుల్లో కడిగిన ముత్యంలా చంద్రబాబు నాయుడు బయట వచ్చారని స్పష్టం చేశారు. ప్రజలంతా ప్రభుత్వ కుట్రలను గమనిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ విజయం సాధిస్తుందని ఆమె చెప్పారు. కాగా టీడీపీ మహిళా నేతలంతా లలిత సహస్రనామాలు, దేవుని పాటలు పాడుతూ దీక్షలు చేపట్టడం విశేషం. ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, ఉపాధ్యక్షులు సరిపల్లి రామకృష్ణ, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమబాబ్జీ, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొనడం మధ్యేశ్వరరావు, క్లస్టర్ కోఆర్డినేటర్ %ఒ% ఎస్.కోట మండల పార్టీ ప్రచార కార్యదర్శి ఇందుకూరి శ్రీనివాస రాజు, క్లస్టర్ కోఆర్డినేటర్ విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, బిసీసీ రాష్ట్ర కార్యదర్శి చళ్ల కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), తిమిడి గ్రామ మాజీ సర్పంచ్ రాయవరపు రవి శంకర్, ఉప సర్పంచ్ బద్ద స్వామినాయుడు, మెరుపాక చిన్నికృష్ణ, ముసిరపాక అప్పారావు, రొంగలి రమణ, యువత పెదగాడ రాజు, హైటెక్ సురేష్, గనివాడ బంగారు నాయుడు, బడిగంటి నాగ రవీంద్ర, భీశెట్టి మోహన్ కుమార్, క్లస్టర్ కోఆర్డినేటర్ %ఒ% వీరభద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ పొట్నూరు వెంకట రత్నాజీ, నియోజకవర్గ వాణిజ్య విభాగం సభ్యులు ఇమంది దేముడుబాబు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాన విజయ్ కుమార్, అక్కిరెడ్డి వెంకటరమణ, వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్నాల రమణమూర్తి, సీనియర్ పార్టీ సీనియర్ నాయకులు గొర్రిపాటి రాము, నియోజవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ్ సభ్యులు గొర్రిపాటి సంజయ్ నాయుడు స్వామి, కాపుగంటి గుప్తా, కుంపల్లి డెక్క దేముడునాయుడు, ఎన్.కె.ఆర్.పురం గ్రామ పాల సొసైటీ అధ్యక్షులు వేచలపు జగ్గుబాబు, కొండగంగుపూడి మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రేజేరులో వైస్సార్ పొలంబడి

విశాలాంధ్ర(తెర్లాం): బాడంగి : రేజేరు గ్రామంలో డాక్టర్ వైస్సార్ పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయాధికారి కె. శిరీష అధ్యక్షతన వ్యవసాయ సహాయకులు వి. సాయికుమార్ నిర్వహించడం జరిగింది. ప్రతి వారం నిర్వహిస్తున్న పొలంబడి తరగతులలో రైతులు నిత్యమున్న పొలాలు అనుభవాలు రైతులతో చర్చించారు. ఎరువులు పురుగుమందులు తక్కువ వాడకం వల్ల పంట పరిస్థితి ఎలా ఉన్నాయో అని రైతు అనుభవాలు పంచుకున్నారు. అనంతరం వసుపు రంగు జిగురు పల్లాలు, లింగాకర్షణ ఫిరమోన్ (ట్రాప్) పొలంబడి రైతులు కి పంపిణీ చేసారు. ప్రస్తుతం ఉన్న బీడ పీడలు యాజమాన్యం గురించి వ్యవసాయాధికారి రైతులకి వివరించారు. కార్యక్రమం అనంతరం ఈ పంట నమోదు ఆవశ్యకత తెలిపారు. ఈ పంట నమోదు చేసుకుంటున్న ప్రతి రైతు బయోమెట్రిక్ /ఓటీపీ ద్వారా ఈకేవైసీ చేసి చుకుని ఈ పంట నమోదు ఫీజికల్ అక్నాలెడ్జ్మెంట్ రిసిప్ట్ పొందాలని కోరారు. మరియు కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించాలని పీఏసీ బీబీ పిసిసిఐ బీఎమ్ఓ ని కోరడం జరిగింది, అలాగే బ్యాంక్ బాటలో భాగంగా ఎసిబీఐ, ఏపీజీ బీబీ బ్రాంచ్ లు బాడంగి కూడా సందర్శించి కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.

ధాన్యం తరలింపులో రైతుల సమస్యలకు పరిష్కారం చూపాలి

వర్షాకాల సమావేశాల్లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ధాన్యం తరలింపులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో రెండవ పనిదినమైన శుక్రవారం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కోరారు. శాసనమండలిలో వ్యవసాయ శాఖకు సంబంధించి జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రైతన్నల పట్ల ఎంతో సహృదయంతో, రైతులకు అండగా నిలబడి, వ్యవసాయం దండగ అని గత ప్రభుత్వం అంటే, నేడు వ్యవసాయమును ఒక పండుగగా చేసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఇక రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సరైన సమయంలో పెట్టుబడి ఇస్తున్నారని, ఎస్.కోట నియోజకవర్గములో గతంలో ఏకంగా 20 నుండి 22 బస్తాల ధాన్యం పండేవని, ప్రభుత్వ ముందుచూపు కారణంగా నేడు సుమారు 30 బస్తాల వరకు పండుతుందని, ఇందుకు కారణమైన ముఖ్యమంత్రి గారికి రైతన్నల తరుపున ధన్యవాదాలు తెలియజేసుకుంటూ వరి పండించే రైతన్నలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న మద్దతు ధర గాకుండా, గోనెసంచులు, కూలి %ఒ% రవాణా చార్జీలతో పాటు వైబిగా అదనపు ప్రయోజనాలను కల్పిస్తున్నారా? లేకుంటే రైతుల సంక్షేమం దృష్ట్యా అటువంటి ఆలోచన చేయాలని సభాధ్యక్షుల వారి ద్వారా వ్యవసాయ శాఖ మంత్రివర్యుల వారిని కోరుతూ, ఎస్.కోట ప్రాంతంలో ధాన్యం మిల్లుల తక్కువగా ఉండటం వలన 30 నుండి 40 కిలోమీటర్ల దూరంలోని మిల్లులకు ట్యాగ్ చేయడం వలన రైతులు ట్రాక్టర్తో పాటు 2 నుండి 3 రోజులు మిల్లుల వద్ద ఉండిపోవల్సి వస్తున్నందున రైతులమీద చాలా భారం పడుతున్నదని, ఈ కారణంగా ప్రజాప్రతినిధులమైన తమ మీద రైతులనుండి వత్తిడిలు వస్తున్నాయని తెలియజేస్తూ, ఈ సమస్య పరిష్కారమునకు సరైన ఆలోచన ప్రభుత్వం చేయాలని వ్యవసాయ శాఖామాత్యులను కోరారు.

చంద్రబాబుకు అన్యాయం జరుగుతుంది

విశాలాంధ్ర - బొబ్బిలి : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా దీపురు పల్లిలో రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. శుక్ర వారం దీక్షలో నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు మల్లు రమణ, మండల అప్పలనాయుడు, నప్ప సూరప్పుడు, దాసరి శివ ప్రసాద్, కమ్మంది శ్రీరాములు,పాండ్రంకి కామేశ్వరరావు, గుట్టాడ సత్యనారాయణ,రేగిడి వాసు, కమ్మంది రమణ, లెంక సూర్య నారాయణ, బడిగంటి శంకర రావు, దామిశెట్టి అప్పారావు,శనపతి ఆదినారాయణ, తోట సత్యనారాయణ,పతివాడ లక్ష్మి నాయుడు, రావట్ల శ్రీనివాస రావు, పొన్నాడ సూర్య నారాయణ, బాలాన రాము, గొరిపి గోవింద, నక్క సూర్యనారాయణ, దుగ్గు తిరుపతి, దాసరి గోవింద, తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలను నియోజకవర్గ నాయకులు సారేపాక సురేష్ బాబు ప్రారంభించారు. ఈ దీక్షలను సాయంత్రం నియోజకవర్గ ఇంచార్జ్ కిమిడి నాగార్జున నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే చంద్రబాబు అక్రమంగా అరెస్ట్ చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదాడ మోహన రావు,గనివాడ నాగరాజు, తోట నారాయణ రావు, వెంపదాపు రమణ మూర్తి, బాబాన రామకృష్ణ నాయుడు, కెల్ల రామారావు, దన్నాన సూరప నాయుడు, బూటు శ్రీనివాస రావు, కోరాడ కోటేశ్వరరావు, అరతి సాహు, గడే సన్యాసప్పల నాయుడు, బూర్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మక్కువ : మన్యం పార్వతీపురం సెప్టెంబరు 22 మక్కువ మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్దనే ఏడు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బగాది జగన్నాథ రావు అన్నారు. మక్కువ మండలం వెంకట భైరిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే, డ్రైడే ఫ్రై డే కార్యక్రమాలు శుక్రవారం తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశించారు. ఇంటింటికి ఆరోగ్య సర్వేలో ప్రతీ గ్రామ, వార్డ్ సచివాలయంలో ఎ ఎన్ ఎం, ఆశాలు ఒక బృందంగా, సిహెచ్ఒ లు, ఆశా కార్య కర్తలు మరొక బృందంగా ఏర్పడి ప్రతీ ఇంటిని సర్వే నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఇందివద్ద 7 రకాల వైద్య పరీక్షలు - బీపీ,మధుమేహం, రక్తహీనత, మూత్రం, మలేరియా, డెంగ్యూ, కఫం పరీక్షలు నిర్వహించి వ్యాధి గ్రస్తులను తనిఖీ చేసి షేర్డ్ జాబితా తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు గ్రామంలో నిర్వహించిన సర్వేలో ఆయా కుటుంబాలతో ముఖాముఖి మాట్లాడి చేసిన పరీక్షల వివరాలు తెలుసుకున్నారు. వాలంటీర్లు ఇప్పటికే ఇంటింటి సర్వే నిర్వహించారని తెలిపారు. ఈ నెల 30 నుండి ప్రారంభం కానున్న వైద్య శిబిరాలకు ఓపి చీటీలను అవసరమైన అందరికీ అందించాలని ఆయన ఆదేశించారు. ఆ శిబిరంలో వైద్య నిపుణులు ఉంటారని, అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని, శిబిరంలో మరో ఏడు రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు.

లువలు తో కూడిన విద్యను బోధించండి.

విశాలాంధ్ర - వంగర : పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల కు విలువలు తో కూడిన విద్యను బోధించాలని వంగర మండల విద్యాశాఖాధికారి వై.దుర్గారావు ఆదేశాలు జారీచేశారు. శుక్రవారం నాడు వంగర మండల కేంద్రం లోని వివేక్ మాస్టర్ మైండ్ పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఆయన విద్యార్థుల కు ప్రతి అంశం అర్థమయ్యే విధంగా బోధనను కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో 10 తరగతి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం, ఆంగ్లం, తెలుగు సబ్జెక్టులలో విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించారు.

పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులకు రాష్ట్రస్థాయి కరాటే కెన్యూర్యూ పోటీల్లో పతకాలు లభించాయి. ఈ మేరకు పట్టణానికి చెందిన కరాటే కోచ్ కనూరు సంతోష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో విశాఖ సిటీ గాజువాక బీహెచ్ రోడ్డులో ఉన్న ఆగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన 15వ రాష్ట్రస్థాయి కెన్యూర్యూ ఛాంపియన్షిప్ పోటీలలో పట్టణానికి చెందిన విద్యార్థులకు పలు విభాగాలలో పతకాలు లభించినట్లు ఆయన తెలిపారు. బి శివ శ్రీ హర్ష వెండి కాంస్య పతకాలు సాధించగా ఎస్.కార్తిక్, బి. షణ్ముఖ శ్రీకర్, ఎన్.జితేంద్ర, ఎస్.శ్రీకాంత్, జి.వంశీ లకు కాంస్య పతకాలు లభించాయని, వి.హేమంత్ వెండి, కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. వీరిని గురుదత్త పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజా ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజా ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుపరుస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు వెల్లడించారు. ఈ మేరకు నగరంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష సర్వే ఏ విధంగా జరుగుతుందో ప్రత్యేకంగా పరిశీలించారు. గాజులరేగ తదితర ప్రాంతాలలోని ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సర్వే ఏ విధంగా ఆమ సిబ్బంది చేస్తున్నారని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య విషయాలను నమోదు చేస్తున్నారా లేదా అని గమనించారు. అనంతరం గాజులరేగలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా రింగ్ రోడ్ లో ఉన్న ట్రాన్సిట్ స్టేషను పరిశీలించి, అక్కడ నూతనంగా నిర్మితమవుతున్న నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను తెలుసుకొని నమోదు చేస్తున్నట్లు చెప్పారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో విఓఎలకు సమావేశం నిర్వహించారు. ఇందులో పీడీ వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బాగు పడాలని మరియు వ్యాపార వేత్తలు గా ఉండాలి అని ప్రతి సభ్యురాలు కూడా ఆదాయం పెంచుకోవడానికి సరి జీవనోపాధి ఏర్పాటు చేయాలని కోరారు సెర్ప్ ద్వారా అన్ని కార్యక్రమాలు మహిళా మార్ట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు అలాగే మండల ప్రగతి బ్యాంక్ లింకేజీ క్రెడిట్ రుణాలు ఇవ్వడం తిరిగి చెల్లింపు గ్రేడింగ్ మరియు సమావేశంలో ఇతర సంక్షేమ పథకాలు తెలియజేశారు ఉపాధిలో రుణాలు విశ్వ కర్మ యోజన కు నోమోదు గురించి చెప్పడం జరిగింది ఇందులో ఏపీఎంఎం సినిలు వి.ఓ.ఎల హాజరయ్యారు.

పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలో అప్పన్న పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ ప్రధానోపాధ్యాయుడు బాలిపల్లి గోపినాథ్ అధ్వర్యం లో జరిగింది. గతంలో అప్పన్న పేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయినిగా పనిచేసిన పుట్ట్ల రోజా అలాగే అప్పన్న పేట గ్రామస్తుల సహకారంతో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ జరిపించారు. అనంతరం గతంలో ఈ పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయిని కమలను సత్కరించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠకు సహాయ సహకారాలు అందించిన అందరికి ప్రధానోపాధ్యాయుడు గోపినాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు రమణ మూర్తి, చంద్రమోహన్ ఉపాధ్యాయులు వెంకటరమణ, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు గోవిరెడ్డి రాంబాబు, పి ఎం సి చైర్మన్ పి. రమణ పాల్గొన్నారు.

వాలంటీర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వావిలపాడు, ఆకుల సీతంపేట గ్రామాల్లో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల భర్తీకి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంపీడీఓ పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న రెండు గ్రామ వాలంటీర్లను బీసీ జనరల్ కు కేటాయించడం జరిగిందన్నారు. వీటి భర్తీ కోసం ఈ నెల 22నుండి 25వరకు దరఖాస్తులు సమర్పించుకోవాలన్నారు. 26న దరఖాస్తులను పరిశీలించి 27న ఎంపిక కమిటీ ద్వారా మౌఖిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజున ఎంపిక కాబడిన వాలంటీర్లకు సమాచారం అందించి నియామకం జరుపుతామని ఎంపీడీఓ పట్నాయక్ వెల్లడించారు.

సర్వజన ఆసుపత్రిలో రూ.10.50 లక్షలతో ఆర్వో ప్లాంట్

ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చిన జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం : ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు, విధులు నిర్వహించే వైద్యులు, సేవలందించే సిబ్బంది సౌకర్యార్థం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ.10.50 లక్షల జిల్లా పరిషత్ నిధులు వెచ్చించి ఆర్.ఓ. ప్లాంటు నిర్మించామని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన దీనికి ఐఖల్లపానదంలి అని నామకరణం చేశామని, ఇక నుంచి 24 గంటల పాటు పరిశుభ్రమైన తాగునీరు లభ్యమవుతుందని చెప్పారు. స్థానిక సర్వజన ఆసుపత్రి ముందు భాగంలో జడ్పీ నిధులతో నిర్మించిన ఆర్.ఓ. ప్లాంటును శుక్రవారం ఆయన జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ లాంఛనంగా ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్లాంటు లోపల ఏర్పాటు చేసిన ట్యాంకులను, సాంకేతిక పరికరాలను జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్యుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని ప్లాంటు నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు రూ.10.50 లక్షలను వెచ్చించామని గుర్తు చేశారు. వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకులను ఏర్పాటు చేశామని, అలాగే కూలింగ్ వాటర్ కోసం ప్రత్యేకంగా మరో 80 లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకును ఏర్పాటు చేశామని చెప్పారు. ప్లాంటు నుంచి పగలు, రాత్రి కూడా తాగునీరు వస్తుందని ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్లాంటు నిర్వహణ కోసం మరో రూ.2.50 లక్షలు అవసరమవుతుందని ఆర్.డబ్ల్యు.ఎస్. ప్రస్తావించగా జడ్పీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనల మేరకు చర్యలు తీసుకోవాలని పక్కనే ఉన్న జడ్పీ సీఈఓకు సూచించారు.

క్యాంటీన్ ఏర్పాటుకు త్వరలోనే చర్యలు

ఆసుపత్రిలో అన్ని రకాల వసతులు సమకూరుస్తున్నామని, క్యాంటీన్ ఒకటి ఉండపోయిందని జిల్లా కలెక్టర్ వద్ద జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రస్తావించారు. దానిని కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు యోచిస్తున్నట్లు జడ్పీ చైర్మన్ పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు దీనిపై చర్చించామని త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటామని ఆసుపత్రి ఉన్నతాధికారులతో చెప్పారు. అనంతరం ప్లాంటు ఏర్పాటుకు సంబంధించిన శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్, మేయర్లతో కలసి జడ్పీ చైర్మన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ రాజ్ కుమార్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. ఉమా శంకర్, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అప్పలనాయుడు, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పద్మలీల, వైద్యాధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెంచూరియన్లో హెక్సాన్ ఆటల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం 'హెక్సాన్' పోటీలు ప్రారంభమయ్యాయి. ఏకధాటిగా 72 గంటలపాటు కొనసాగే ఈ పోటీలలో విద్యార్థులు తమ సత్తాని చాటుకోవాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి పిలుపునిచ్చారు. 51 అంశాలకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపేందుకు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారని అన్నారు. వీటిలో ఏయే సమస్యలకు పరిష్కారం కనుగొంటారో వాటికి పేటెంట్ పొందే అవకాశం ఉందన్నారు. అలాగే మరికొన్ని అంశాలు జర్నల్స్ ప్రచురణకు ఉపయోగ పడతాయన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ఇటువంటి అవకాశం విద్యార్థులకు అరుదుగా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అంశాలు బ్లాక్ చైన్ అండ్ సైబర్ సెక్యూరిటీ, స్మార్ట్ ఎడ్యుకేషన్, స్మార్ట్ ఆటోమేషన్, అగ్రి టెక్, రోబోటిక్స్ అండ్ డ్రోన్స్ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం కనుగొంటారని వివరించారు. డీన్ డాక్టర్ స్వీన్ డియోల్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ పి ఎస్ వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రభుత్వం సేకరించిన ధాన్యంను రవాణా చేయు వాహనాలకు జీపీఎస్ తప్పనిసరని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు అన్నారు. ధాన్యం రవాణా చేయుటకు సంబంధిత రవాణా యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2023 - 24 సీజనుకు సంబంధించి జిల్లాలో ధాన్యము కొనుగోలు ప్రక్రియ ప్రారంభం అవుతున్న తరుణంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతు కళ్ళం నుండి లేదా ప్రభుత్వము నిర్దేశించిన ప్రదేశము నుంచి యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన మిల్లుకు వెంటనే తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీనికి సొంత వాహనాలు కలిగిన యజమానులు లేదా రైతులు తమ వాహనాలను వినియోగించవచ్చని, ఆ వాహనాలకు వాటి యజమానులే సొంతంగా జి.పి.ఎస్ పరికరాలను అమర్చుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జీపీఎస్ ఉన్న వాహనదారులు మాత్రమే ధాన్యం రవాణాలో పాల్గొనుటకు అర్హత పొందుతారని ఆయన పేర్కొన్నారు. జీపీఎస్ లేని వాహనాలకు బిల్లులు చెల్లింపులు కూడా జరగవని ఆయన స్పష్టం చేశారు. రవాణా అసోసియేషన్ అధ్యక్షులు రమణ మాట్లాడుతూ గ్రామాల మధ్య దూరం పట్ల గా లెక్కించాలని, బిల్లులు చెల్లింపు వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలో జిల్లాపౌరసరఫరాల అధికారి ఎ మల్లికార్జున రెడ్డి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

అప్పయ్యపేటలో కుటుంబ వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని అప్పయ్యపేట గ్రామంలో శుక్రవారం సీతానగరం పి హెచ్ సి వైద్యులు శిరీష, 104సిబ్బంది ఆధ్వర్యంలో కుటుంబ వైద్య శిబిరాన్ని నిర్వహించి పలువురు రోగులకు తనిఖీలు చేపట్టారు. వారికి మందులు అందజేశారు. దీని ద్వారా నేరుగా గ్రామాల్లోకి వచ్చి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ బురిడి కుసుమ కుమారి సూర్యనారాయణ,గ్రామస్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం సీతానగరం, పెదంకలం పి హెచ్ సి లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక తనిఖీలు చేపట్టి మందులు అందజేశారు. వారికి వైద్య సలహాలు సూచనలు అందించి గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : మండలంలోని ఈనెల 30నుండి నవంబర్ 1వరకు 21గ్రామ సచివాలయంలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్షపై విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు సీతానగరం, పెదంకలం వైద్యులు శిరీష,ఉషారాణి, రాధాకాంత్ లు తెలిపారు. అన్నిరకాల రోగులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని ఈనెల 30సురబల్లో ప్రారంభమవు నవంబర్ 1న సూరమ్మపేటలో ముగుస్తుందని చెప్పారు. వైద్య నిపుణులు వస్తున్నందున దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మరిన్ని వివరాలకోసం సచివాలయాల్లో, పిహెచ్సిలను, వైద్య సిబ్బందిని, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని కోరారు.

బ్రహ్మాస్త్రం కషాయంతో తెగుళ్లు పురుగులు నశిస్తాయి

విశాలాంధ్ర - వేపాడ : బ్రహ్మాస్త్రం కషాయంతో పంటలను ఆశించే తెగుళ్లు పురుగులు నశిస్తాయని ప్రకృతి వ్యవసాయం ఇంచార్జ్ బి నారాయణమ్మ అన్నారు. మండలంలోని ఓబలయ్యపాలెం గ్రామంలో ఈరోజు సూరిబాబు అనే రైతుచే బ్రహ్మాస్త్రం కషాయం తయారు చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు రకాలకు చెందిన వేప, కానుగ, బొప్పాయి,జామ, వావిలాకు వంటి రకాలకు చెందిన ఆకులను ఒక్కొక్కటి రెండు కేజీల చొప్పున తీసుకొని 15లీటర్ల ఆవు మూత్రంలో బాగా మరిగించి పిచికారి చేస్తే అన్నిరకాల తెగుళ్లు, రసం పీల్చే పురుగులు నశించి పంటలు పుష్కలంగా పండుతాయన్నారు. ఈ కషాయాన్ని ఒక ట్యాంకుకు ఒక లీటరు చొప్పున పిచికారీ చేయాలన్నారు.రైతులు పాత వ్యవసాయ విధానాలను పక్కన పెట్టి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు.ప్రకృతి వ్యవసాయం వలన పెట్టుబడి గణనీయంగా తగ్గడమే కాకుండా నేల సారం, భూగర్భజలాలతో పాటు మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ అడపా హరీష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

పోషణ మహ కార్యక్రమం పై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించండి : సీడీపీఓ జాగాన విజయలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : అంగన్వాడి ప్రాజెక్ట్ పరిధిలో గల కార్యకర్తలు ఆయాలు సూపర్వైజర్లు పోషణ మహా కార్యక్రమం పై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అందుకు ర్యాలీలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జాగాన విజయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం పోషణ మహ కార్యక్రమంలో భాగంగా కోమ్మకొండవలస గిరిజన గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో తల్లులకు పోషణ మహా కార్యక్రమం పై అంగన్వాడీ, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు సెక్టార్ సూపర్ వైజర్ ఎం శుభలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుని బేషరతుగా విడుదల చేయాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : చంద్రబాబుని బేషరతుగా విడుదల చేయాలని ఎన్నారై గార్ల అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న కోరారు. నెల్లిమర్లలో టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రిలే దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా దీక్షలో ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు. కక్షపూరితంగానే చంద్రబాబుని అరెస్టు చేశారని చెప్పారు. చంద్రబాబుని విడుదల చేసేవరకూ ఆందోళనలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జిల్లా నాయకులు లెంక అప్పలనాయుడు, గేదెల రాజారావు, చీకటి సుహాసిని, కనకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతోమేలు

విశాలాంధ్ర - సీతానగరం : చిరుధాన్యాలతో (మిల్లెట్స్)ఆరోగ్యానికి ఎంతో మేలని మండల విద్యాశాఖాధికారులు జి. సూరి దేముడు, మజ్జి లక్ష్మణరావులు తెలిపారు.శుక్రవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో భారత ప్రభుత్వం 2023సంవత్సరాన్ని మిల్లెట్ సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ఎస్సీఈఆర్టీ అధికారుల సూచన మేరకు మండల స్థాయిలో విద్యార్థులకు మిల్లెట్స్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావినతుల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ప్రజా వినతుల కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం నెల్లిమర్ల మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజల నుంచి 86 వినతులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, తహసీల్దార్ ధర్మ రాజు, ఎం.పి.డి.ఓ రామారావు, మండల ప్రత్యేకాధికారి వినతులను స్వీకరించారు. మండలస్థాయి వినతుల స్వీకార కార్యక్రమంలో రెవిన్యూ శాఖకు సంబంధించి 26, గృహనిర్మాణం సంబంధించి 16, వైద్య ఆరోగ్య శాఖకు 4, పంచాయతీరాజ్ కు 3, డి.ఆర్.డి.ఏ.కు 14, ఆర్. డబ్ల్యు.ఎస్ శాఖకు 5 , మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు అందాయి. స్పందన అనంతరం అధికారులతో కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతి ఒక్కరూ హాజరు కావడం భావించి మండలాల్లో కూడా జగనన్నకు చెబుదాం వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా అధికారులంతా ఈ కార్యక్రమంలో స్వీకరించిన ప్రజావినతులను అర్జీ దారులతో సంతృప్తిని పొందే దిశగా పరిష్కరించాలని సూచించారు.